క్లుప్తంగా

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన



తంగళ్లపల్లి: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండెపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు శనివారం భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. 010 పద్దు ద్వారా ప్రతినెలా వేతనాలు ఒకటో తేదీన చెల్లించాలని కోరారు. ప్రిన్సిపాల్ మేడిపల్లి రమేశ్, చంద్రశేఖర్, బాలరాజు, అంజయ్య, శోభారాణి, రేణుక, జ్యోతి, సరిత, ప్రభాకర్, శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ పునర్నిర్మాణంపై సమావేశం

బోయినపల్లి: తడగొండ గ్రామ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులు ఆలయ పరిసరాల్లో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ ఆలయ నిర్మాణంలో పాలుపంచుకోవాలని తీర్మానించారు.

అనుమతులు లేకుండా డీజేలు పెట్టొద్దు

ముస్తాబాద్: అనుమతులు లేకుండా డీజేలు పెట్టొద్దని ఎస్సై గణేశ్ అన్నారు. ముస్తాబాద్ ఠాణాలో డీజే నిర్వాహకులతో శనివారం మాట్లాడారు. నిబంధనల మేరకు అనుమతులు పొందినవారు మాత్రమే డీజేలు పెట్టుకోవాలన్నారు.

మున్సిపాలిటీ నుంచి తొలగించండి



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు విన్నవిస్తున్న అయ్యోరుపల్లి వాసులు

వేములవాడరూరల్: వేములవాడ మున్సిపాలిటీలో విలీనమైన తమ గ్రామాన్ని తొలగించి గ్రామ పంచాయతీగానే కొనసాగేలా జీవో తేవాలని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు అయ్యోరుపల్లి వాసులు వినతిపత్రం అందజేశారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురంకాలనీకి వెళ్లిన ఆయనకు ఆ గ్రామస్తులు కలిశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మా గ్రామాన్ని మున్సిపాలిటీ నుంచి తొలగించి గ్రామ పంచాయతీగానే ఉండేలా ప్రభుత్వంతో మాట్లాడి జీవో తేవాలని కోరారు. వొడిజె రాజయ్య, నర్సయ్య, శేఖర్, వెంకటేశం, రాజేశ్, అరుణ్‌కుమార్, మల్లేశం తదితరులున్నారు.

తంగళ్లపల్లి: కేసీఆర్‌నగర్ డబుల్ బెడ్‌రూం సముదాయాన్ని గ్రామ పంచాయతీగా చేయాలని కోరుతూ ఆ ప్రాంత వాసులు శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.

కోదండరాంను కలిసిన జేఏసీ నాయకులు



వేములవాడ/సిరిసిల్ల అర్బన్: తెలంగాణ ఉద్యమ రథసారధి ప్రొఫెసర్ కోదండరాం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వేములవాడ జేఏసీ నాయకులు శనివారం కలిశారు. శుభాకాంక్షలు తెలిపారు. బొజ్జ కనకయ్య, చొక్కాల రాము, లాల దేవయ్య, గొట్టే రవివర్మ, అందె నరేశ్‌రెడ్డి ఉన్నారు.

స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడిగా రాకేశ్



వేములవాడ: సుభాష్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కనికరపు రాకేశ్‌ను నియమించినట్లు క్లబ్ గౌరవాధ్యక్షుడు చిలుక రమేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పాఠశాలలో వైద్య పరీక్షలు

ఇల్లంతకుంట: పెద్దలింగాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర బాల స్వస్తియ కార్యక్రమం డాక్టర్ గౌస్ బాషా ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది డాక్టర్ ప్రమోద, ఫార్మసిస్ట్ అర్చన, ఏఎన్ఎం రేణుక తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు..

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. జిల్లా శిబిరం కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్ మాట్లాడారు.

వేములవాడ అర్బన్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేములవాడలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాయ్స్ హాస్టళ్లో 450 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య శనివారం తెలిపారు.



కోనరావుపేట: ధర్మారంలో కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న విద్యార్థినులు

కొవ్వొత్తులతో నివాళి

కోల్‌కతలోని వైద్య కళాశాలలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన దారుణ సంఘటనను నిరసిస్తూ శనివారం జిల్లాలో విద్యార్థినులు, యువకులు, నాయకులు కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దుండగులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



వీర్నపల్లి: కొవ్వొత్తులతో గర్జనపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల నివాళి



ఎల్లారెడ్డిపేటలో యువకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వాసుపత్రి సిబ్బంది నిరసన



ఇల్లంతకుంట: రాఖీలు కడుతున్న పాఠశాల విద్యార్థులు



సిరిసిల్ల అర్బన్: రాఖీలు కడుతున్న విద్యార్థినులు

రక్షాబంధన్ వేడుకలు

జిల్లాలో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల్లో నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష అంటూ విద్యార్థులు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



గంభీరావుపేట: రాఖీలు కడుతున్న విద్యార్థినులు

సిద్ధార్థ పూర్వ విద్యార్థులకు సన్మానం

సిరిసిల్లటౌన్: ఇటీవల వెలువడిన నీట్–2024, టీపీఎస్‌ఈ ఫలితాల్లో ఉన్నతంగా రాణించిన సిద్ధార్థ ఇంగ్లిష్ మీడియం పాఠశాల పూర్వ విద్యార్థులను కరస్పాండెంట్ నాగుల సంతోష్‌గౌడ్ అభినందించారు. ఈమేరకు శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించారు. నీట్–2024లో కోడం ప్రణీత రాష్ట్రవ్యాప్తంగా 134వ ర్యాంకు సాధించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెలువరించిన ఫలితాల్లో ఏఈఈ ఉద్యోగం సాధించిన మిట్టపెల్లి శ్రీలేఖలను శాలువాలతో సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్, కోడం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రణీత, శ్రీలేఖలను సన్మానిస్తున్న కరెస్పాండెంట్ నాగుల సంతోష్‌గౌడ్

దంచికొట్టిన వాన

సిరిసిల్ల: జిల్లావ్యాప్తంగా శనివారం వర్షం దంచికొట్టింది. అత్యధికంగా బోయినపల్లి మండలంలో 51.5 మిల్లీమీటర్లు, రుద్రంగిలో 7.4, చందుర్తిలో 16.6, వేములవాడరూరల్‌లో 21.7, వేములవాడలో 13.3, సిరిసిల్లలో 22.2, కోనరావుపేటలో 45.5, వీర్నపల్లిలో 27.8, ఎల్లారెడ్డిపేటలో 44.9, గంభీరావుపేటలో 24.3, ముస్తాబాద్‌లో 22.6, తంగళ్లపల్లిలో 16.0, ఇల్లంతకుంటలో 34.7 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.



సిరిసిల్లలో కురుస్తున్న వర్షం

సీఎం, విప్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

కోనరావుపేట: బావుసాయిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు శనివారం క్షీరాభిషేకం నిర్వహించారు. రైతులకు రూ.2లక్షల మేర రుణమాఫీ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం చేశారు. ఎక్కల్‌దేవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: చిక్కుడువానిపల్లె గ్రామంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు చిక్కుడు సత్యం మాట్లాడుతూ.. రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు రుణమాఫీ అయిన రైతులు తమ గ్రామంలోనే 40 మంది ఉన్నారన్నారు.

ఎల్లారెడ్డిపేట: రుణమాఫీ కాని రైతులు అధైర్యపడొద్దని, అందరికీ తప్పకుండా రుణమాఫీ జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. బండలింగంపల్లిలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి నాయకులు, రైతులతో కలిసి క్షీరాభిషేకం చేశారు.



బావుసాయిపేటలో..

చందుర్తి: కట్టలింగంపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఆవారి మనోహర్ ఆధ్వర్యంలో రైతులు శనివారం సంబరాలు జరుపుకున్నారు.

సంక్షిప్త వార్తలు

'విద్యానిధి'కి దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల: అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకంలో లబ్ధి పొందేందుకు ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి శనివారం ప్రకటనలో తెలిపారు. 2024–2025 విద్యాసంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు ఎస్సీ కులాల అభ్యర్థులు విద్యానిధి పథకంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.20లక్షల స్కాలర్‌షిప్స్ మంజూరవుతాయని వివరించారు. యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగాపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల్లో చదుకునేందుకు ఆసక్తి ఉన్న ఎస్సీ అభ్యర్థులు ఈ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అక్టోబర్ 10లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు జిల్లా ఎస్సీ అభివృద్ధి ఆఫీస్‌లో సంప్రదించాలని సూచించారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ శనివారం తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఈనెల 22లోపు మండల విద్యాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

స్నేహితుడికి చేయూత

గంభీరావుపేట: మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన 2012–13 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు గ్రామానికి చెందిన తమ స్నేహితుడికి అండగా నిలిచారు. నవీన్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రూ.36వేల ఆర్థిక సాయం అందించారు.

ముస్తాబాద్: పోతుగల్‌కు చెందిన బండారి రమేశ్, భాగ్య దంపతుల కూతురు శ్రీజ వివాహానికి మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావు పుస్తె, మెట్టెలు అందించారు. బీజేపీ నాయకుడు కోల కృష్ణ 50 కిలోల బియ్యం వితరణ చేశారు.

శని త్రయోదశి వేడుకలు

వేములవాడ: రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన భీమేశ్వరస్వామి ఆలయంలో శనివారం శని త్రయోదశి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఎల్లారెడ్డిపేట బంద్ విజయవంతం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బంద్ ఎల్లారెడ్డిపేట మండలంలో విజయవంతమైంది. మండల ప్రజలు, వాణిజ్య, వ్యాపార, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసి ఉంచి బంద్ పాటించారు. ఉత్సవ కమిటీ సభ్యులు మారవేణి రంజిత్‌కుమార్, దుంపెన రమేశ్, చకిలం మధు, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బుగ్గారెడ్డి, తిరుపతిరెడ్డి, రవి, చల్ల సత్యంరెడ్డి, నంది నరేశ్ పాల్గొన్నారు.

బోయినపల్లి: మండల కేంద్రంలో హిందూ సంస్థల ఆధ్వర్యంలో వ్యాపార సంస్థలు బంద్ పాటించాయి.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

ఇల్లంతకుంట: రైతుల రుణమాఫీ ప్రక్రియ మూడు దశల్లో పూర్తి చేశామని ముఖ్యమంత్రి చెబుతున్నా.. ఇంకా చాలామంది రైతులకు రుణమాఫీ జరగలేదని బీజేపీ మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ అన్నారు.

నాయబ్ తహసీల్దార్‌గా భూపేశ్‌రెడ్డి

ముస్తాబాద్: ముస్తాబాద్ నాయబ్ తహసీల్దార్‌గా నిమ్మ భూపేశ్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిప్యూటేషన్‌పై పని చేసిన గోపాల్ కలెక్టరేట్‌కు వెళ్లారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సాంకేతిక కారణాల మరమ్మతు పనులున్నందున ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ పృథ్వీధర్‌గౌడ్ శనివారం తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని బండలింగంపల్లి, ఎల్లారెడ్డిపేట రూరల్, నారాయణపూర్ గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదన్నారు.

వేములవాడ: విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల నేపథ్యంలో పట్టణంలోని ఫస్ట్‌బైపాస్, డీఎస్పీ ఆఫీస్, అంబేడ్కర్‌నగర్, ముదిరాజ్ వీధి, మార్కెట్ ఏరియాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెస్ టౌన్ ఏఈ సిద్ధార్థ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సంచుల్లోకి తలనీలాలు



సాక్షి స్పందన

వేములవాడ: భక్తులు సమర్పించుకున్న తలనీలాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకుండా వదిలేయడంతో కల్యాణ కట్టలో దుర్వాసన వెదజల్లింది. దీంతో కల్యాణ కట్టలో దుర్వాసన అనే శీర్షికతో సాక్షి ఈనెల 15న కథనం ప్రచురించింది. స్పందించిన ఆలయ ఈవో వినోద్‌రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్‌ను మందలించడంతోపాటు వాటిని తరలించాలని ఆదేశించినట్లు శనివారం తెలిపారు. కల్యాణ కట్టలో దుర్వాసన తగ్గిందని, అయితే సంచుల్లో నింపిన తలనీలాలు సైతం ఇబ్బందికరంగా మారుతున్నాయని స్థానికులు, భక్తులు ఆరోపిస్తున్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని మండెపల్లి చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. లింగాల భూపతి, బైరినేని రాము, పొన్నాల పరశురాములు, ఎగుర్ల ప్రశాంత్, మిరాల శ్రీనివాస్‌యాదవ్, భరత్‌గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మహిళలను అవమానించిన కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు ముస్తాబాద్‌లో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు మాట్లాడారు. గుండెల్లి శ్రీనివాస్, వారగంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: మహిళలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ అవమానకరంగా మాట్లాడారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం సిరిసిల్లలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు చొప్పదండి ప్రకాశ్, వెల్ముల స్వరూప, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, బైరినేని రాము, కోడం అమర్, మడుపు శ్రీదేవి, సూర దేవరాజు, కోడం అరుణ, కోడం సుధ పాల్గొన్నారు.



తంగళ్లపల్లిలో కేటీఆర్ దిష్టిబొమ్మను కాలితో తన్నుతున్న మహిళ

ఒంటరి వృద్ధురాలికి చేదోడు

వీర్నపల్లి(సిరిసిల్ల): వృద్ధాప్యంలో ఒంటరిగా బాధపడుతున్న ఆ అవ్వకు యువచైతన్య దీపం ఫౌండేషన్ చైర్మన్ శేఖర్ సేనాపతి అండగా నిలిచారు. నిత్యావసర సరుకులు అందించారు. వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లికి చెందిన ఇసంపల్లి కిష్టవ్వది నిరుపేద కుటుంబం. ఒక్కగానొక్క కొడుకు 24 ఏళ్ల క్రితం వేములవా డ మండలం నూకలమర్రిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయాడు. ఆమె భర్త కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. ఒంటరిగా ఉంటున్న కిష్టవ్వ పెన్షన్ డబ్బుల మీదే ఆధారపడి బతుకుతుంది. ఈక్రమంలో ఆమె పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు బుచ్చగారి రాకేశ్‌గౌడ్ వేములవాడకు చెందిన సామాజిక కార్యకర్త శేఖర్ సేనాపతికి తెలియజేశారు. తక్షణమే స్పందించి మూడు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు శనివారం అందజేశారు. గౌరై రంజిత్, గజ్జెల అశోక్, గజ్జెల ప్రశాంత్, న్యాత మోహన్, లంక రాజయ్య, దావ రాజయ్య పాల్గొన్నారు.



రుణమాఫీ పేరుతో మోసం

ఇల్లంతకుంట: రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బుర్ర సూర్యగౌడ్ ఆరోపించారు. శనివారం ఇల్లంతకుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి రడం ప్రవీణ్, కిషన్, రాములు, మహేశ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల దృష్టి మరల్చేందుకే ఆరోపణలు

ముస్తాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల దృష్టిని మరల్చేందుకే కేటీఆర్‌పై ఆరోపణలు చేస్తోందని బీఆర్ఎస్ యువజన శాఖ మండల అధ్యక్షుడు స్వామిచరణ్, కేకే యువసేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ అన్నారు.

గంభీరావుపేట: కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు.

కరెంట్ స్తంభాలకు అంచనాలు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని శ్మశానవాటికలకు విద్యుత్ సరఫరాకు అవసరమైన స్తంభాల ఏర్పాటుకు విద్యుత్‌శాఖ అధికారులు శనివారం పరిశీలించారు. ఇటీవల కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల కేంద్రంలోని మూడు శ్మశానవాటికలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు 45 స్తంభాలు అవసరమని అంచనాలు తయారు చేసినట్లు సెస్ ఏఈ పృథ్వీధర్, లైన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీరాజం తెలిపారు. సెస్ అధికారుల వెంట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాల్‌రాజ్‌యాదవ్ ఉన్నారు.

దేవేందర్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన నేవూరి దేవేందర్‌రెడ్డి రెండు దశాబ్దాలుగా బీజేపీ బలోపేతానికి విశేష కృషి చేశారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని నాయకులు అన్నారు. ఎల్లారెడ్డిపేటలో శనివారం దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



కోనరావుపేట: మండల కేంద్రం నుంచి ఎగ్లాస్‌పూర్ వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారింది. మండల కేంద్రం నుంచి ఎగ్లాస్‌పూర్ వెళ్లేందుకు తారు రోడ్డు ఉంది. ఇటీవలి వర్షాలకు వంతెన సమీపంలో ఒకపక్క కోతకు గురైంది. రాత్రి వెళ్లే వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశముంది. అధికారులు స్పందించి మరమ్మతు చేపట్టాలి.

– చక్రాల నాగరాజు, ఎగ్లాస్‌పూర్

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
పంచాయతీరాజ్ ఏఈ అంజయ్య సెల్ నంబర్ 9848518443

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346626

లోకల్ వాయిస్

ప్రత్యేక చట్టాలు అమలు చేయాలి



ఎల్లారెడ్డిపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలను అమలు చేయాలి. కోల్‌కతలో మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వెంటనే ఉరి తీయాలి. ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చట్టాలు తీసుకురావాలి. తొందరగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. మహిళల రక్షణకు ఒక వింగ్‌ను ఏర్పాటు చేయాలి. మహిళలతో అసభ్యంగా ప్రవర్తించడానికి భయపడేలా ప్రభుత్వాల శిక్షలు ఉండాలి. నేటి సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఎంతో భవిష్యత్ ఉన్న వైద్యురాలి కుటుంబానికి తగిన న్యాయం చేయాలి.

– మారవేణి రంజిత్‌కుమార్, రాచర్లబొప్పాపూర్

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా శనివారం భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీ	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	05	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	01	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	04	448
పార్వతీపురం స్పెషల్	01	672
పార్వతీపురం సాధారణ	02	336

– వేములవాడ

కార్యదర్శికి సన్మానం

ఇల్లంతకుంట: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు పొందిన ఇల్లంతకుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి సుంకె వరుణ్‌కుమార్‌ను శనివారం గ్రామస్తులు శాలువాతో సత్కరించారు.

ఆపదలో ఉన్నవారికి అండ సీఎంఆర్ఎఫ్

ముస్తాబాద్: ఆపదలో ఉన్నవారిని కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారని మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్ పార్టీ కార్యాలయంలో 24 మంది బాధిత కుటుంబాలకు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గోరింటాల గ్రామానికి చెందిన దండవేని నాగరాణికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.30వేల చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు అంజాగౌడ్, మండల అధ్యక్షుడు హమీద్ శనివారం పంపిణీ చేశారు.

లక్ష్మీపూర్ గ్రామంలో..

తంగళ్లపల్లి: లక్ష్మీపూర్ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పసుల అమలకు రూ.30వేలు, ఈరవేని నర్సయ్యకు రూ.16వేలు అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరెపల్లి బాలు, నాయిని వేణు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని 17వ వార్డులో కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. కె.పద్మకు రూ.16వేలు, సాజీదాకు రూ.29,500, జి.పావనికి రూ.45వేలు, ఎం.సుజితకు రూ.14వేలు, కె.దేవదాసుకు రూ.19వేలు అందజేశారు.

రుణమాఫీపై మార్గదర్శకాలు

సిరిసిల్ల: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పంటరుణాల మాఫీపై అర్హులైన రైతులు ఎవరైనా ఉంటే.. దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు మండలస్థాయిలో వ్యవసాయాధికారులు, బ్యాంకర్లతో కూడిన కమిటీని ప్రభుత్వం నియమించింది. ఆధార్‌లో తప్పులు, పాస్‌బుక్కుల జారీ, బ్యాంకు ఖాతా నంబరు, ఐఎఫ్ఎస్‌సీ నంబర్లతో పొరపాట్లు.. ఇతర సమస్యలను పరిష్కరించి అర్హత గల రైతుల రుణాలను మాఫీ చేసేలా మార్గదర్శకాలు జారీ అయినట్లు జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ తెలిపారు.